
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
మంగళవారం 11 ఫిబ్రవరి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 । కనిష్ఠం 19.0



తాళిబొట్టు చూపుతున్న అర్చకులు


కల్యాణం కమనీయం

పాతగుట్ట లక్ష్మీనృసింహుల తిరుకల్యాణోత్సవం

భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు

యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, వివిధ రకాల పుష్పాలంకృత బ్రహ్మోత్సవ కల్యాణ మండపంపై నారసింహుడు, సకల జనావళికి సిరిసంపదలు ప్రసాదించే లక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలను అధిష్ఠింపజేసి కల్యాణ వేడుకలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి, అమ్మవారి కల్యాణాన్ని తిలకించారు. ●6లో..





ముగిసిన నామినేషన్ల ఘట్టం

- నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 23 నామినేషన్లు
- నేడు పరిశీలన, 13న ఉపసంహరణకు గడువు
- చివరి రోజు ర్యాలీగా వచ్చి నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన అభ్యర్థులు
- గడువు ముగిసేనాటికి 25,797 మంది ఓటర్ల నమోదు

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికకు నామినేషన్ల ఘట్టం ముగిసింది. సోమవారం సాయంత్రం లోగా మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఒక్కరోజే 18 మంది, 27 సెట్లు నామినేషన్లు సమర్పించారు. ఫిబ్రవరి 3నుంచి మొదలైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన ఉండగా, గురువారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదే రోజు సాయంత్రం బరిలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్లు దాఖలు చేసినవారిలో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్, ఇతర వామపక్ష సంఘాల మద్దతుతో బరిలో దిగగా, పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్‌టీయూ మద్దతుతో పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా పులి సర్వోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ మద్దతుతో పింగిళి శ్రీపాల్‌రెడ్డి పోటీచేస్తున్నా రు. బీసీ నినాదంతో మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ బరిలో దిగగా, ఆయనకు కాంగ్రెస్‌కు చెందిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంక్షేమ సంఘం నేతలు మద్దతు ప్రకటించారు. వీరితో పాటు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ డీఈవో యేలే చంద్రమోహన్, పన్నాల గోపాల్‌రెడ్డి, దామోర బాబూరావు, లింగిడి వెంకటేశ్వర్లు,తాటికొండ వెంకటరాజయ్య, ఎస్.సుందర్‌రాజ్, జెట్టి శంకర్, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తమరెడ్డి, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్,తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు.

చివరిరోజు భారీ ర్యాలీలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి పోటీచేస్తున్న అభ్యర్థులు సోమవారం భారీ ర్యాలీలతో వచ్చి నామినేషన్ పత్రాలు సమర్పించారు. బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆ పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీ.ఎన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి..

- మిగతా 7వ పేజీలో...

నేడు నామినేషన్ల పరిశీలన

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి వచ్చిన నామినేషన్లను మంగళవారం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ పత్రాలు పరిశీలించి అన్ని సరిపోలితేనే చెల్లినట్లుగా ప్రకటిస్తారు. ఏవైనా ధ్రువపత్రాలు, రికార్డులు, అభ్యంతరాలు ఉంటే పరిశీలిస్తారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు చెల్లిన నామినేషన్లు, తిరస్కరించిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారు. గురువారం సాయంత్రం 4గంటలవరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి వెల్లడిస్తారు. ఈనెల 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3వ తేదీన కౌంటింగ్ నిర్వహిస్తారు.

పెద్దగట్టు జాతరకు పనులు చకచకా



గుట్ట కింది భాగంలో ఉన్న చెరువు చుట్టూ వేసిన ఇనుప ఫెన్సింగ్

- ఆరు రోజుల్లో జాతర ప్రారంభం
- చెరువు చుట్టూ కర్రలతో ఫెన్సింగ్
- గుడి చుట్టూ చలువ పందిళ్లు

రెండేళ్లకోసారి నిర్వహించే జాతర కోసం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి దేవాలయం(పెద్దగట్టు) ముస్తాబవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.5 కోట్లతో పనులు చకచకా సాగుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు జిల్లా అధికారులు ఆలయాన్ని సందర్శించారు. జాతర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు మరో ఆరు రోజులే ఉండటంతో ముమ్మరంగా పనులు సాగిస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యం, చెరువులో సమృద్ధిగా నీరు ఉండటంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చలువ పందిళ్లతో పాటు పెద్దగట్టు వెళ్లే రహదారికి మరమ్మతులు చేసి విస్తరించారు. చెరువు కట్టపై ముళ్లచెట్లను తొలగించి, బాట వేశారు. గతంలో పార్కింగ్, ఇతర అవసరాల కోసం 48 ఎకరాలు సేకరించగా, ఈ పర్యాయం 76 ఎకరాలను తాత్కాలికంగా సేకరించారు. ●7లో..

పరిషత్ ఓటర్లు 10.77లక్షలు

33 జడ్పీటీసీ స్థానాలు, 352 ఎంపీటీసీ స్థానాలు ఖరారు




జడ్పీ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సిబ్బంది

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పరిషత్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. సోమవారం సాయంత్రం నల్లగొండ జిల్లాలో పరిషత్ ఓటర్ల తుది జాబితాను అధికారులు ప్రదర్శించారు. జిల్లాలో 33 మండలాలకు 33 జడ్పీటీసీ స్థానాలను, 352 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. మండలాలవారీగా మొత్తం పరిషత్ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల జాబితాను సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి ప్రదర్శించారు. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మహిళా ఓటర్లు 5,44,429 మంది ఉండగా, పురుష ఓటర్లు 5,33,333 మంది ఉన్నారు. ఇతరులు 55 మంది నమోదయ్యారు. మిర్యాలగూడ జడ్పీటీసీ స్థానం పరిధిలో అత్యధికంగా 55,962 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా గుడిపల్లి మండలంలో 12,452 మంది ఓటర్లు ఉన్నారు.

జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
అడవిదేవులపల్లి	05	7395	7376	0	14771
అనుముల	07	10779	11414	1	22194
చందంపేట	09	16008	15083	1	31092
చండూరు	08	12118	12201	0	24319
చింతపల్లి	14	22570	22732	2	45304
చిట్యాల	12	17905	18074	0	35979
దామరచర్ల	14	20212	20767	3	40982
దేవరకొండ	11	17937	17797	1	35735
గట్టుప్పల్	05	7883	7825	0	15708
గుడిపల్లి	05	6175	6278	0	12453
గుండ్లపల్లి	13	21407	21531	2	42940
గుర్రంపోడు	12	19137	19785	2	38924
కనగల్	12	18202	18484	0	36686
కట్టంగూరు	13	18696	18943	0	37639
కేతేపల్లి	11	15218	16042	1	31261
కొండమల్లేపల్లి	09	15129	14706	3	29838
మాడుగులపల్లి	10	14867	15751	0	30618
మర్రిగూడ	10	15215	15632	0	30847
మిర్యాలగూడ	19	27488	28467	7	55962
మునుగోడు	13	18959	19030	0	37989
నకిరేకల్	09	13280	13576	2	26858
నల్లగొండ	13	19183	20067	0	39250
నాంపల్లి	11	17846	18453	1	36300
నార్కట్‌పల్లి	15	21621	22359	1	43981
నేరేడుగొమ్ము	06	10173	9769	3	19945
నిడమనూరు	13	17635	18682	1	36318
పీఏపల్లి	10	13940	13845	6	27791
పెద్దవూర	11	16889	17507	8	34404
శాలిగౌరారం	13	20200	20652	3	40855
తిప్పర్తి	09	13529	14227	0	27756
తిరుమలగిరిసాగర్	11	17603	17848	3	35454
త్రిపురారం	12	18087	18857	4	36948
వేములపల్లి	07	10047	10669	0	20716
మొత్తం	352	5,33,333	5,44,429	55	10,77,817

క్రమంగా తగ్గుతోన్న సాగర్ నీటిమట్టం

543.80 అడుగులకు చేరిక



సాగర్ జలాశయం ప్రస్తుత పరిస్థితి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజుకు అర అడుగు చొప్పున తగ్గుతోంది. ప్రస్తుత నీటి సంవత్సరంలో (గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది మే వరకు) సాగర్ ప్రాజెక్టుకు జూలై 29 నుంచి వరద రాక మొదలైంది. ఆగస్టు 5వ తేదీ నుంచి సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సుమారు రెండు నెల లు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు నవంబరు నుంచి కేవలం కుడి, ఎడమ కాల్వలకు, జలవిద్యుత్ కేంద్రాలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత ఏడాది డిసెంబరు నుంచి వారబంధీ విధానంలో ఎడ మ కాల్వకు నీటిని విడుదల చేస్తుండగా, కుడి కాల్వకు మాత్రం నిరంతరాయంగా నీటి విడుద ల కొనసాగింది. దీంతో సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజుకు అడుగు చొప్పున తగ్గుతూ వా రం రోజుల క్రితం 549.30 అడుగులుగా ఉన్న నీటిమట్టం సోమవారం సాయంత్రానికి 543.80 అడుగులకు చేరింది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 543.80 అడుగులు (196.3356 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,541 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,032 క్యూసెక్కులు నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,200 క్యూసెక్కులు, వరద కాల్వకు 280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 25,093 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి ఎటువంటి నీటి రాక లేదు.

వారం రోజులుగా సాగర్ నీటి నిల్వలు ఇలా

తేదీ	నీటి మట్టం (అడుగుల్లో)	టీఎంసీల్లో
04	549.30	208.2284
05	548.50	206.4835
06	547.80	204.9520
07	546.90	203.0006
08	545.90	200.8378
09	544.90	198.6870
10	543.80	196.3356



చిట్యాల మండలం నేరడ వద్ద బ్రాహ్మణవెల్లెంల ఎడమకాల్వ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

'బ్రాహ్మణవెల్లెంల' నీటితో చెరువులు నింపాలి : కలెక్టర్

నల్లగొండ, నార్కట్‌పల్లి, దామరచర్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ఎడమగట్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వ నుంచి నీటిని విడుదలచేసి వారం రోజుల్లో ఔరవాణి, అప్పాజిపేట, దోమలపల్లి, కాకులకొండారం, నర్సింగ్‌భట్ల చెరువులను నింపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్, ఉదయసముద్రం ఎడమ కాల్వ తవ్వకం పనులను, చిట్యాల మండలం నేరడ వద్ద, నార్కట్‌పల్లి మండలంలోని చౌడంపల్లి పెద్దబాయికుంట చెరువును ఆమె పరిశీలించారు. ఉదయ సముద్రం పంప్‌హౌస్ నుంచి బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ, అన్నపర్తి, బుద్దారం, చర్లపల్లి భీమసముద్రానికి గొలుసుకట్టుగా ఉన్న చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ విరలేశ్వర్, ఏఈ నవీన్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, మెగా సంస్థ ప్రతినిధి యుగంధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊశయ్య, తదితరులు ఉన్నారు. అదేవిధంగా దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఉన్నారు.

ఎన్‌క్యూఏఎస్ కోసం చర్యలు తీసుకోవాలి

జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్




ఎల్లారెడ్డిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ నాణ్యతా హామీ పత్రం (ఎన్‌క్యూఏఎస్) కోసం అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔషధాల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యపర సేవలందించడంలో మన్ననలు పొందాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్ వీరారెడ్డి, మమత, మధుసూదన్, శేఖర్, నిర్మల తదితరులు ఉన్నారు. అనంతరం చెర్వుగట్టు దేవస్థానాన్ని దర్శించుకొని మూలవిరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు కల్యాణి, బుసిరెడ్డి అరుంధతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రత, కార్మికుల ఆరోగ్యమే

సంస్థ లక్ష్యం

- నిత్యం 620 బస్సులతో సేవలు
- ఎలక్ట్రికల్ బస్సుల కోసం ఇప్పటికే ప్రతిపాదనలు
- ఆర్టీసీ ఆర్‌ఎం కె.జానిరెడ్డితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజియన్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సేవలు, భద్రతా పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.. ప్రతీ రోజు 620 బస్సుల(షెడ్యూల్) ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నాం.. 2.50లక్షల కిలో మీటర్లు బస్సులు నడిపిస్తున్నాం.. వీటిని 3లక్షల మంది ప్రయాణికులు వినియోగించుకుంటున్నారు.. సంస్థకు ప్రతీ రోజు రూ.1.40కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది.. అని ఆర్టీసీ ఆర్‌ఎం కె.జానిరెడ్డి అన్నారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా...

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీ సేవలు ఎలా ఉన్నాయి?

ఆర్ఎం: ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రణాళికలు, సలహాలు, సూచనలు, నిర్ణయాలతో సంస్థ లాభాల బాటలో పయనిస్తోంది. ఎప్పటికప్పుడు సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలతో రీజియన్ అభివృద్ధి పథంలో పయనిస్తోంది.

ఆం: కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఎం: ప్రయాణికుల మన్ననలు పొందడం, వారిని గౌరవించడంతో పాటు కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్యానికి సంస్థ పెద్దపీట వేస్తోంది. నల్లగొండలో ఉన్న ఆర్టీసీ డిస్పెన్సరీలో డాక్టర్‌తో పాటు సిబ్బంది ఉన్నారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇస్తారు. హైదరాబాద్‌లోని తార్నాకలో అధునాతమైన పరికరాలతో కూడి ఆస్పత్రి ఉంది.గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కింద ఎంప్లాయిస్‌కు సేవలు అందిస్తున్నాం. 45 ఏళ్ల లోపు ఉన్న కార్మికులకు మూడు సంవత్సరాల కొకసారి పీరియాడికల్ మెడికల్ చెకప్ చేస్తుండగా,45 ఏళ్లుదాటిన వారికి ఏటా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ఆం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలేంటి?

ఆర్ఎం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సురక్షితమైన ప్రయాణం కోసం రిక్రూట్‌మెంట్ సమయంలోనే డ్రైవర్లకు 18నెలల హెవీ లైసెన్స్‌తో పాటు...

- మిగతా 7వ పేజీలో...

కల్యాణం.. కమనీయం

● పాతగుట్ట లక్ష్మీనృసింహుల తిరుకల్యాణోత్సవం

● భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు





పాతగుట్టలో లక్ష్మీనృసింహుల కల్యాణోత్సవంలో భాగంగా కంకణధారణ ఘట్టం, హాజరైన భక్తులు

భువనగిరిఅర్బన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) :యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ వేడుకలు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. రంగురంగుల విద్యుద్దీపాలంకరణలు, వివిధ రకాల పుష్పాలంకృత బ్రహ్మోత్సవ కల్యాణ మండపంపై లోక రక్షకుడు శ్రీనారసింహుడు సకల జనావళికి సిరిసంపదలు ప్రసాదించే లక్ష్మీదేవిల కల్యాణ ఘట్టం భక్తులను ఆనంద పరవశులను చేసింది. తిరుకల్యాణ మహోత్సవాన్ని పెద్దసంఖ్యలో భక్తులు తిలకించి, పులకించారు.

ముందుగా పట్టువస్త్రాలు, ముత్యాల, బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకృతుడై అర్చకుల, వేదపండితుల, రుత్వికుల వేదమంత్రాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, భక్తజన కోటి గోవిందనామస్మరణల నడుమ గజవాహనంపై నృసింహుడు, పుష్పాలంకృత పల్లకిసేవలో మహాలక్ష్మి అమ్మవారిని తిరువీధుల్లో ఊరేగించారు. లక్ష్మీనరసింహుల ఊరేగింపు సేవ ముందు అధికారులు, భక్తులు ముత్యాల తలంబ్రాలతో కల్యాణ వేదికకు చేరుకున్నారు. లక్ష్మీనారసింహులను ఆలయం దక్షిణ దిక్కులోని వేదికపై అధిష్ఠింప చేశారు. పాంచరాత్రాగమ శాస్త్ర పద్ధతిలో విష్వక్సేనుడికి తొలిపూజలతో కల్యాణ తంతును ప్రారంభించారు. సంప్రదాయ రీతిలో తొలుత జగద్రక్షకుడు స్వామివారికి యజ్ఞోపవిత్రధారణ పర్వం నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవి తండ్రి సముద్రుడు నృసింహుడికి పాదప్రక్షాళన జరపగా, అర్చకులు వేదమంత్ర పఠనాలతో జీలకర బెల్లం తంతు నిర్వహించారు. తులాలగ్న సుముహూర్తంలో కకల్యాణం కాంక్షిస్తూ, భక్తజనుల గోవింద నామ స్మరణలు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ లక్ష్మీఅమ్మవారి మెడలో స్వామివారు మాంగళ్యధారణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు మహామంత్ర పుష్ప పఠనం, చతుర్వేద పారాయణాలు, మహదాశీర్వచనం నిర్వహించారు. కల్యాణమూర్తులు లక్ష్మీనరసింహుల అలంకార సేవ ఎదురుగా భజనలు, కోలాటాలు, మేళతాళాలు నడుమ వైభవంగా జరిగింది. ఈ పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లంథిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు భట్టర్ సురేంద్రాచార్యులు, కొడకండ్ల మాధవాచార్యులు, అర్చకబృందం, రుత్వికులు నిర్వహించగా వేడుకల్లో ఈవో ఏ.భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకుడు శంకర్ నాయక్, పాల్గొన్నారు.

ఉదయం శ్రీరామచంద్రుడిగా..

అలంకార సేవల్లో భాగంగా లక్ష్మీనృసింహుడిని శ్రీరామచంద్రుడిగా అలంకరించి హనుమవాహనంపై తీర్చిదిద్ది తిరువీధి సేవోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, బంగారు,ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి ఆలయ తిరువీధుల్లో సాగిన స్వామివారి సేవలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ యాగశాలలో పంచసూక్తాలు, దశ శాంతులతో హోమపూజలు, చతుర్వేద పారాయణాలు, మూలమంత్ర, మూర్తి మంత్ర, నిత్య ప్రబంధ పారాయణాలు, జపాలు, శ్రీలక్ష్మీ అష్టోత్తర నామ జపాలు నిర్వహించారు.

శివకేశవులకు విశేషపూజలు

యాదగిరిగుట్ట కొండపై సోమవారం శివకేశవులకు విశేషపూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవారికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులకు నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధవిభాగాల ద్వారా రూ.22,60,628 ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు.

జాతరలో నేడు

పాతగుట్ట జాతరలో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు హవన పూజలు, 11.30 గంటలకు గరుడవాహన అలంకార సేవోత్సవం, సాయంత్రం 5 గంటలకు రథాంగ హోమం, 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవ పర్వాలు కొనసాగనున్నాయి.

మహోత్సవాల్లో సాంస్కృతిక పర్వాలు

స్వామివారి సన్నిధిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.30గంటల నుంచి 5.15గంటలకు శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహస్వామి(యాదగిరిగుట్ట) మహిళల భజన, 5.15 నుంచి 6గంటల వరకు శ్రీరామభక్త (రాయగిరి) భజన, 6 నుంచి 6.45గంటల వరకు శ్రీరాధిక (హైదరాబాద్) సంగీత నృత్య అకాడమీ భక్తి సంగీతం, 6.45 నుంచి 7.30గంటల వరకు సిరి కూచిపూడి (భువనగిరి) నృత్యాలయం కూచిపూడి నృత్యం ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకుంది.





కల్యాణోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు



పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకువస్తున్న కలెక్టర్ హనుమంత రావు, ఈవో భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి



తిరువీధి సేవకు బయలుదేరిన స్వామిఅమ్మవార్లు

కాంతులీనుతున్న స్వర్ణరంజిత శ్రీలక్ష్మీనృసింహుడు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి దివ్యవిమాన రాజగోపురం స్వర్ణతొడుగుల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందుకు సంబంధించి 29సెకన్ల నిడివి గల వీడియోను ఆలయ అధికారులు విడుదల చేశారు. గత ఏడాది దసరా రోజు ప్రారంభమైన బంగారు తాపడం పనులు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల వరకు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బిగింపు ప్రక్రియను ఈవో దగ్గర ఉండి పరిశీలిస్తున్నారు. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందుచేస్తోంది.



బంగారు తొడుగుల్లో గోపుర ప్రతిమలు

14 వరకు తొడుగుల పనులు పూర్తి : ఈవో

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దివ్య విమాన రాజగోపురం స్వర్ణతాపడం పనులు ఈ నెల 14లోగా పూర్తికానున్నట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కొండపై ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 23 వరకు మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించేందుకు వేదపండితులు మూహూర్తం నిర్ణయించారని చెప్పారు. ఐదు రోజుల పాటు నారసింహ హోమం నిర్వహించి 23 ఉదయం 11.54 గంటలకు మహా కుంభ సంప్రోక్షణతో స్వామివారి దివ్య విమాన బంగారు గోపురం దర్శించుకోవచ్చన్నారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురమన్నారు. తొడుగుల కోసం సుమారు 68 కిలోల బంగారం వినియోగించామన్నారు. కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో మహాక్రతువులో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనేందుకు వసతులు సిద్ధం చేస్తున్నామన్నారు. 40 ఏళ్ల తర్వాత వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో మహా కుంభాభిషేకంలో పంచకుండాత్మక మహాయాగం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష మంది భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేస్తామన్నారు. బంగారు తొడుగుల కోసం విరాళాలు అందజేసిన దాతలకు ఆహ్వానాలు అందజేస్తామన్నారు.

యాదగిరిగుట్ట దేవాలయ రికార్డు అసిస్టెంట్ సస్పెన్షన్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బోదానం నర్సింహారావును సస్పెండ్ చేసినట్లు ఈవో ఏ భాస్కర్‌రావు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా కొండపైకి వెళ్లే వాహనాలకు సంబంధించి రూ.500 రుసుం వసూలు చేస్తున్నాడు. ఈ నగదు నిత్యం ఛాలన్ ద్వారా ఆలయ ఖజానాలో జమ చేయాల్సి ఉండగా సుమారు రూ.58,780 చెల్లించలేదు. విచారణ చేసి సదరు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు ఇంటి వద్ద భార్యకు సోమవారం అందజేసినట్లు ఈవో తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజీగూడెం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 40ఏళ్ల వయసు గల వ్యక్తి లింగోజీగూడెం బ్రిడ్జి కింది నుంచి నడుచుకుంటూ దివీస్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో మూర్ఛవచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి వివరాలు లభ్యంకాలేదు. ఆనవాళ్లు తెలిసిన వారు చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

డ్రైనేజీ గుంతలోకి దూసుకెళ్లిన కారు

చౌటుప్పల్‌టౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని డ్రైనేజీ గుంతలోకి కారు దూసుకెళ్లింది. వెంటనే స్థానికులు వాహనంలోని వ్యక్తులను బయటకు తీశారు. చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన కట్ట పాండు తన భార్య, కుమార్తెతో కలిసి హైదరాబాద్ నుంచి పనిమీద చౌటుప్పల్‌కు వచ్చారు. కుమార్తెకు స్నాక్స్ కోసం హైవే నుంచి సర్వీస్ రోడ్డులోకి వెళ్లారు. యార్డ్ ప్రధానద్వారం ఎదురుగా సర్వీస్ రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ గుంత అసంపూర్తిగా ఉండడంతో పాటు మురుగు నీటితో పూర్తిగా నిండింది. గమనించని పాండు ముందుకెళ్లడంతో కారు ముందు చక్రాలు గుంతలో దిగాయి. స్థానికులు అప్రమత్తమై కారు నుంచి పాండు, అతడి భార్య, కుమార్తెను కిందకు దింపారు. సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో గంట సేపు కష్టపడి కారును బయటకు తీశారు.

మూడు వాహనాలు ఢీకొని ఐదుగురికి గాయాలు

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలకేంద్రంలో సోమవారం రాత్రి మూడు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా నర్సరావుపేటకు చెందిన రమేష్, దేవసహాయం, యేసోబూ, రత్నరాజు స్థానిక మేస్త్రీ శ్రీను వద్ద భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. సోమవారం పనిముగించుకొని ఊరి చివరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకుని రెండు బైకులపై ఇంటికి వస్తున్నారు. అదే సమయంలో మహబూబాబాద్ జిల్లా దేవరుప్పల మండలం నీర్మాల గ్రామానికి చెంది అజారుద్దీర్, మోత్కూరు మండలకేంద్రానికి చెందిన మహ్మద్ సఫీ బుల్లెట్ బైక్‌పై హైదరాబాద్ వెళ్తున్నారు. సాయిబాబా దేవాలయంలో సమీపంలో అజారుద్దీన్ బైక్ అతివేగంతో ఎదురుగా వస్తున్న రెండు బైకులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్, దేవసహాయం, యేసోబూ, అజారుద్దీన్, సఫీలు తీవ్రంగా గాయపడ్డారు. రత్నరాజుకు స్వల్పంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

కుంభమేళాకు మంత్రి కోమటిరెడ్డి

● ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం



ప్రయాగ్‌రాజ్‌లో స్నానమాచరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ జరుగుతున్న మహాకుంభమేళాలో పాల్గొన్నారు. బ్రహ్మీముహూర్తంలో షాహీ పుణ్యస్నానం ఆచరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం శ్రీ బడే హనుమాన్ జీ దేవాలయాన్ని సందర్శించి హనుమంతుడికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పూజారులు మంత్రికి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.

ముక్కంటి జాతరకు మూడు లక్షల మంది

● ముగిసిన చెర్వుగట్టు జాతర

● ఈ ఏడాది ఆదాయం రూ.34,84,762

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన ఉత్సవాలకు సుమారు 3 లక్షల మంది వచ్చినట్లు అంచనా. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్ నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు.

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)



హెడ్‌కౌంట్ మిషన్ పెట్టాల్సిన చెర్వుగట్టు ప్రధానాలయ ప్రవేశ ద్వారం (ఫైల్)

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా రథసప్తమి రోజున(తెల్లవారుజామున) నిర్వహించిన కల్యాణోత్సవానికి సుమారు 1.50లక్షల మంది, అగ్నిగుండాల రోజున 50వేలు మిగతా ఉత్సవాలన్నింటికీ కలిపి సుమారు 3 లక్షల మంది భక్తులు జాతరకు వచ్చి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తుల నుంచి కానుకలుగా ఆదాయం రూ.34,84,762 సమకూరింది. మహాకుంభ మేళా, మరికొద్ది రోజుల్లో జరిగే పెద్దగట్టు జాతర లేకుంటే భక్తుల సంఖ్య మరికొంత మంది భక్తులు వచ్చేవారని భావిస్తున్నారు. ఆలయంలో నిత్యార్చనలు, అభిషేకాలను వారం రోజుల పాటు నిలిపివేశారు. కాగా ఈ పర్యాయం జాతర నాటికి ట్రస్టు బోర్డు ఏర్పాటవుతుందని అందరూ భావించారు. రాజకీయ సమీకరణలతో సాధ్యం కాకపోగా కనీసం ఉత్సవ కమిటీనైనా వేస్తారనుకున్నారు. కానీ ఉత్సవ కమిటీని కూడా వేయకుండానే జాతర జరిగింది. దీనికి తోడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉత్సవ విశేషాల్లో పాల్గొనే రాజకీయ నాయకులు కొంత అసంతృప్తికి గురయ్యారు. కోడ్ అమల్లో ఉండటంతో ఉత్సవ నిర్వహణలో ద్వితీయ శ్రేణి రాజకీయ నేతలు తమకు సరైన భాగస్వామ్యం, ఆదరణ లభించలేదని కొందరు తెలిపారు.

పనిచేయని హెడ్‌కౌంట్ మిషన్

ఆలయాల్లో భక్తుల సంఖ్యను తెలుసుకునేందుకు ప్రవేశద్వారాల వద్ద హెడ్ కౌంటింగ్ మిషన్‌ను అమరుస్తారు. చెర్వుగట్టులోనూ ప్రవేశద్వారం వద్ద ఇంతకు ముందే ఈ యంత్రం ఉండేది. గుట్టపై వానరాల చేష్టలతో వైర్లు తెగిపోతూ మరమ్మతులకు లోనైంది. దానికి మరమ్మతులు చేయించడంలో అధికారులు శ్రద్ధచూపించలేదు. ఫలితంగా భక్తుల సంఖ్యను అంచనా మాత్రమే వేయాల్సి వచ్చింది.

జాతర ఆదాయం ఇదే

జాతర సందర్భంగా వచ్చే ఆదాయంలో సింహభాగం లడ్డూ, పులిహోరప్రసాదాల విక్రయాలదే. ఈ పర్యాయం లడ్డూ విక్రయాలతో రూ.19,87,780,పులిహోర విక్రయంతో రూ.3,20,400, కల్యాణం టికెట్టు ద్వారా రూ.1,34,000, కల్యాణ కట్నాల కింద భక్తులు సమర్పించుకున్న నగదు రూ.8,89,445, అగ్నిగుండాల కట్నాల కింద రూ.1,03,350, నిత్యాన్నదాన విరాళాలు రూ.49,787 కలిపి రూ.34,84,762 లభించాయి.

పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ

జాతరలో ఈ పర్యాయం పారిశుద్యం నిర్వహణ పర్వాలేదనిపించింది. గతేడాది పారిశుద్యం సేవలపై తీవ్రవిమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఈసారి పక్కా ప్రణాళికతో సేవలను అందించారు. జాతర ప్రాంతాన్ని 10జోన్లుగా విభజించి సిబ్బందిని మూడు షిఫ్టులకు కేటాయించారు. చెత్తఎత్తడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాతో విమర్శలకు తావులేకుండా చేశారు.

టెండరు భోజనాలు

జాతర సందర్భంగా పారిశుధ్య సేవల విధులు నిర్వహించే ఉద్యోగులు, కార్మికులకు ఇంతకుముందు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోనే భోజనాలు అందేవి. అయితే ఈ పర్యాయం పాలకవర్గాలు లేకపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు టెండర్ నిర్వహించి భోజనాలను సరఫరా చేశారు. హైదరాబాద్‌కు చెందిన క్యాటరింగ్ సంస్థ టెండర్‌ను దక్కించుకుని ఐదు రోజుల పాటు ఆహార పదార్థాలను అందించింది.

క్యూలైన్ మార్పు

భక్తులు ప్రధానాలయ దర్శనానికి వెళ్లే సమయంలో తొక్కిసలాట జరగకుండా క్యూలైన్‌లో మార్పుచేశారు. ఇంతకుముందు సాధారణ భక్తులు వెళ్లే మెట్ల నుంచే సర్వదర్శనం, వీఐపీల ప్రవేశం, రూ.50 దర్శనం లైన్లు ఉండేవి. మెట్లకు ఓవైపు ఉచితదర్శనం, ఇంకోవైపు రూ.50ల శీఘ్రదర్శనం క్యూలైన్లు ఉండేవి. మధ్యలో నుంచి వీఐపీలు, దేవస్థాన సిబ్బంది వెళ్లేవారు. భక్తుల క్యూలైన్లతో ఈవో కార్యాలయం వైపు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండేది. వీటిని దృష్టిలో పెట్టుకుని నిత్యాన్నదానానికి వెళ్లే దారిలో మహామంటపానికి ఆనుకుని కొత్తగా క్యూలైన్ ఏర్పాటుచేశారు.

వ్యాపారాలు అంతంతే

ఈ జాతరలో వ్యాపారాలు అంతంత మాత్రమే జరిగాయని చిరు వ్యాపారులు చెబుతున్నారు. ఇంత తక్కువగా విక్రయాలు ఉంటాయని ఊహించలేదని కొందరు సంచార దుకాణాల నిర్వాహకులు చెప్పారు.

విమర్శలూ ఉన్నాయ్

లైటింగ్ సౌండ్ సిస్టంపై భక్తుల్లో పెదవివిరుపు కనబడింది. ఆలయ విమానగోపురాలు, రాజ గోపురాలకు చేసిన విద్యుత్ దీపాలంకరణ ఆకర్షణీయంగా లేదన్న విమర్శలు వచ్చాయి. ఉత్సవాల ప్రారంభం రోజున మౌత్‌పీస్‌లు సరిగా పనిచేయక అర్చకులు అసహనం చెందారు. ఇదిలాఉండగా జాతర నిర్వహణ సమయంలో పోలీసుల తీరుపై విమర్శలు వినవచ్చాయి. ఓ మహిళా భక్తురాలిని ఓ ఎస్‌ఐ నెట్టివేయడం మినహా ఎలాంటి ఘటనలు జరుగలేదు. పోలీసులు బందోబస్తును నిక్కచ్చిగా నిర్వహించారు. స్థానికనేతలనూ బారికేడ్ల వద్దే ఆపడం కొంత విమర్శలకు తావిచ్చింది. ఇదిలాఉంటే పోలీసు అధికారులు అగ్నిగుండంపై నడిచి భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. కాగా అగ్నిగుండాల రోజున కల్యాణమండపంలో బారికేడ్లతో చాంబర్లు ఏర్పాటుచేసి భక్తులను వదులుతూ తోపులాట జరగకుండా చర్యలు తీసుకున్నారు.

దుండగులను శిక్షించాలి



చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. రంగరాజన్‌పై జరిగిన దాడిని యావత్ అర్చక సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం. హిందూ దేవాలయాల పరిరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ దేవుని సేవలో తరించే అర్చకుల సంక్షేమం కోసం పాటుపడుతున్న రంగరాజన్‌పై జరిగిన దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలి.

● కారంపూడి నర్సింహాచార్యులు, తెలంగాణ ఇనాందార్ అర్చక సంఘం అధ్యక్షుడు, నార్కట్‌పల్లి

కఠిన చర్యలు తీసుకోవాలి



చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యావేత్త ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పట్టాభద్రుడైన రంగరాజన్ చిలుకూరి దేవాలయ ప్రధాన అర్చకులుగా సేవలు అందిస్తున్నారు. తండ్రి సౌందరరాజన్ బాటలో నడుస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న రంగరాజన్‌పై దాడికి పాల్పడడం సరైన విధానంకాదు. దాడిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

● కుర్మేటి రవి ప్రసాద్‌శర్మ, దేవరకొండ నియోజకవర్గ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు.

దాడి సరికాదు



రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలజీ ఆలయ పూజారి రంగరజాన్‌పై వ్యక్తులు దాడి చేయడం సరి కాదు. హిందూ ధర్మ పరరిరక్షణ కోసం రంగరాజన్ చేస్తున్న కృషి చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో బ్రాహ్మణులకు రక్షణ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. రంగరాజన్‌పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి. దుండగులను కఠినంగా శిక్షించాలి

● వైద్యుల కృషమూర్తి, బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త, చింతపల్లి

జాతర పనులు చకచకా



జాతీయ రహదారి వెంట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్

- ఆరు రోజుల్లో ప్రారంభం కానున్న పెద్దగట్టు జాతర
- జాతర నిర్వహణకు రూ.5 కోట్లు విడుదల
- ప్రమాదకరమైన చెరువు చుట్టూ కర్రలతో ఫెన్సింగ్
- గుడి చుట్టూ చలువ పందిళ్లు ఏర్పాటు

సూర్యాపేట, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరైన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని దురాజ్‌పల్లి లింగమంతులస్వామి(పెద్ద) గొలగట్టు జాతర ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు జరగనుంది. జాతరకు సుమారు 10లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి వరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.5కోట్లు నిధులు విడుదల చేసింది. ప్రస్తుతం ఈ నిధుల్లో కొంత జాతర నిర్వాహణకు ఉపయోగించి, మిగులు నిధులతో శాశ్వత నిర్మాణాలు చేపట్టే అవకాశముంది.

మునిసిపాలిటీ, విద్యుత్‌శాఖల ఆధ్వర్యంలో..

మునిసిపాలిటీ ఆధ్వర్యంలో జాతర పనులు చకచకా సాగుతున్నాయి. గుట్ట కింది భాగంలో తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయడానికి స్థలాలను ఎంపిక చేస్తున్నారు. గత జాతరలో లాగా కాకుండా ఈసారి చుట్టు పక్కల భూములు ఉన్న రైతులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడంతో కాస్త భక్తులు ఇబ్బంది పడే అవకాశమూ లేకపోలేదు. గుట్ట కింది భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో ఉన్న చిన్నచిన్న మొక్కలను తొలగించి ఆ ప్రదేశాలను శుభ్రం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వారం రోజులు ముందుగానే పనులు మొదలు పెట్టారు. ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడం, తెగిన తీగలను సవరిస్తున్నారు. దుకాణదారులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు, అదే సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో..

గుట్టపై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు పూర్తికావొచ్చాయి. తలనీలాల షెడ్డుకు మరమ్మతులతో పాటు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇప్పటికే గుడికి రంగులు వేసి, లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండవేడిమి నుంచి ఇబ్బందులు లేకుండా చలవపందిళ్లు ఏర్పాటు చేశారు. త్వరలోనే పలు శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

ప్రమాదకరంగా చెరువు

గుట్ట కింది భాగంలో ఉన్న చెరువు భక్తుల పాలిట ప్రమాదకరంగా మారింది. దీంతో పోలీసు, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో చెరువు చుట్టూ కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

నిండుకుండలా చెరువు

ప్రస్తుతం చెరువు నిండుకుండలా ఉండడంతో స్థల సేకరణలో రెవెన్యూ అధికారులు తలమునకలయ్యారు. గత జాతరకు చుట్టు పక్కల రైతుల నుంచి 48ఎకరాలు సేకరించిన అధికారులు ఈ సారి 76ఎకరాలు (తాత్కా లికంగా) సేకరించారు. అయినప్పటికీ చుట్టు ఉన్న ప్రదేశాల్లోని కొందరు బడా రియల్టర్లు భూములకు పెద్దఎత్తున ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడంతో భక్తులకు ఇబ్బంది తప్పేలా లేదు. అధికారులు ఫెన్సింగ్‌లను జాతర సమయంలో వరకు తాత్కాలికంగా తొలగించాలని భక్తులు కోరుతున్నారు.



గత జాతర కంటే ఎక్కువ స్థలాన్ని సేకరించాం



గత జాతర జరిగినప్పుడు చెరువులో పెద్దగా నీరు లేదు. ఈ సారి చెరువులో అధిక నీరు ఉండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండడానికి కలెక్టర్ అదేశాల మేరకు గతంలో కంటే 48 ఎకరాల భూమిని అధికంగా అంటే 76 భూమిని తీసుకున్నాం.

\- క్రిష్ణయ్య, తహసీల్దార్ చివ్వెంల

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు

జాతరకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వారి సౌకర్యార్థం పలు శాఖల సమన్వయంతో ముందస్తుగానే అన్ని పనులు చేస్తున్నాం. అన్ని పనులు పూర్తి అవుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

\- కుశలయ్య, దేవాదాయ శాఖ అధికారి

పోలీస్‌శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది



గుట్ట కింది భాగంలో చెరువు ప్రమాదకరంగా ఉండడంతో చెరువు చుట్టూ, జాతీయ రహదారి 65 వెంట కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశాం. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శాఖ తరుపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.

\- వల్లపు మహేశ్వర్, ఎస్ఐ చివ్వెంల

పెద్దగట్టుకు పెరుగుతున్న భక్తుల రద్దీ

లింగమంతులస్వామి పెద్ద(గొల్ల)గట్టు జాతరకు జాతరకు ముందు ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం రోజున భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం ఉదయం సమయంలో భక్తులు వేల సంఖ్యలో విచ్చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దగట్టు లింగమంతులస్వామి ఆలయ ప్రాంగంణంలో ప్రతి రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడబంగ్లా మం డలం పురుషోత్తమయ్యగూడేనికి చెందిన ఎల్లబోయిన మల్లేష్, ఎల్లబోయిన గోపి, ఎల్లబోయిన లింగయ్య రూ.3లక్షలు విలువ జేసే వెండి శ్రీ లింగమంతులస్వామి తొడుగులను లింగమంతులస్వామి పూజారులకు అందజేశారు.



ఆ నలుగురికి డిపాజిట్లు కూడా దక్కవు

» తీన్మార్ మల్లన్న » ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు మద్దతుగా భారీ ర్యాలీ



సమావేశంలో అభివాదం చేస్తున్న తీన్మార్ మల్లన్న, పూల రవీందర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న ఒక అగ్రవర్ణ సామాజిక వర్గానికి చెందిన నలుగురు అభ్యర్థులకు డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు మద్దతుగా భారీ ర్యాలీతో నల్లగొండ కలెక్టరేట్‌కు సోమవారం చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తీన్మా ర్ మల్లన్న మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లతో పూల రవీందర్ భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రస్తుతం పోటీచేస్తున్న అభ్యర్థి ఉపాధ్యాయ సంఘాన్ని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలు త్వరలో బయటపెడతానన్నారు. రిటైర్డు ఐఏఎస్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు టి.చిరంజీవులు మాట్లాడుతూ తమ ఫోరం పూల రవీందర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి బీసీలను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని, బీసీల్లో రాజకీయంగా ఎదుగుతున్న వారిపై కుట్రలు చేస్తున్నారన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించా : పూల రవీందర్

గతంలో తాను ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడం కోసమే పనిచేశానని ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలుకుని ప్రత్యేక రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించానన్నారు. పీఆర్టీయూకి తాను చేసిన సేవలను కొంత మంది గుర్తింపు లేకుండా చేశారని, తాను మాత్రం ఉపాధ్యాయుల మనస్సులో మాత్రం ఉన్నానన్నారు. తనకు జాక్టోత్‌తో పాటు 33 ఆధ్యాపక ఉపాధ్యా య సంఘాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, వివిధ కుల సంఘాలు అండగా ఉన్నాయన్నారు. ర్యాలీ సం దర్భంగా జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్, శ్రీకాంతాచారి విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాక్టోత్ చైర్మన్ సదానందా గౌడ్, నాయకులు కృష్ణుడు, చెన్నయ్య, బిక్షపతి, మట్టపల్లి రాధాకృష్ణ, భూతం యాకమల్లు, హరికృష్ణ నాయక్, బొమ్ము నగే ష్, చక్రహరి రామరాజు, నకిరేకంటి కాశయ్య, బ్రిజేష్, హేమచంద్రుడు, జైబాబు, గీతాంజలి, విఠల్, యా దయ్య, దానయ్య, రాముడు, శ్రీనివాస్, రమేష్, సమీర్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

అసెంబ్లీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వెంకటరమణారెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే, అసెంబ్లీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ మద్దతుతో బరిలో ఉన్న పులి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డిల్లీలో బీజేపీగెలవడానికి దేశంలో ప్రధానమంత్రి మోదీ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే కారణమన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం తాను కృషి చేస్తానని,భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాస వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమైందని, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయుల మద్దతు గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు వెంకటరమణారెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, వర్షిత్‌రెడ్డి

ఉపాధ్యాయుల ఆత్మగౌరవం నిలబెడతా

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ఆత్మగౌరవం నిలబెడతానని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గతంలో 30శాతం ఫిట్‌మెంట్, 61 సంవత్సరాల వయస్సు పెంపుదల, పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్, ప్రమోషన్ల బదిలీలు ఇప్పించడం, కేజీబీవీ ఉపాధ్యాయినిలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, గురుకుల పాఠశాలల బదిలీలు ఇప్పించడం జరిగిందన్నారు. సీపీఎస్ విధానం రద్దుతో పాటు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ మంచి పీఆర్సీ నెలనెలా ప్రమోషన్లు, పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూని గెలిపించాలన్నారు. అదేవిధంగా మోడల్ స్కూల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు, సర్వీస్ రూల్స్, గురుకుల పాఠశాలకు సొంత భవనాల కోసం కృషి చేస్తానన్నారు.

జాతీయ పోలీస్ క్రీడలకు మహిళా కానిస్టేబుల్ ఎంపిక

కనగల్, జనవరి 10: (ఆంధ్రజ్యోతి) హరియాణ రాష్ట్రంలో మార్చి 7 నుంచి 11వ తేదీ వరకు జరిగే జాతీయ పోలీస్ క్రీడల్లో తెలంగాణ తరుపున పాల్గొనే వాలీబాల్ జట్టుకు కనగల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మహిళా కానిస్టేబుల్ నిమ్మ బేబీషాలిని ఎంపికైంది. మహిళా కానిస్టేబుల్‌ను ఎస్ఐ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు. జాతీయ క్రీడల్లో రాణించి గుర్తింపు తేవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీ క్రిష్టారెడ్డి, రైటర్ రమేష్ పీసీలు సురేష్, బుర్హాన్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

చెస్ పోటీల్లో సాగర్ విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్, ఫిబ్రవరి10(ఆంధ్రజ్యోతి): రాపిడ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ పోటీల్లో సాగర్ పైలాన్‌కాలనీకి చెందిన డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ వాసుదేవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-7 బాలికల విభాగంలో వై. కార్తీక(2వ తరగతి) అండర్-13 బాలికల విభాగంలో సీహెచ్ తపస్వీని(7వ తరగతి)లు ప్రథమ బహుమతి, అండర్-9 బాలుర విభాగంలో వై. హిమాన్షురెడ్డి(4వ తరగతి), ద్వితీయ బహుమతి, అండర్-11 బాలుర విభాగంలో ఎం శ్రీకాంత్(4వ తరగతి) తృతీయ బహుమతి గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఎస్ఈలు రఘురాం, రామకృష్ణారెడ్డి అభినందించారు.

బీసీ కుల గణన నివేదికపై నేడు చర్చా వేదిక

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కులగణన సర్వేపై అఖిలపక్ష పార్టీలు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ సంఘా లు, యువజన సంఘాలు, మహిళా సంఘా లు, మేధావులు, మీడియా సమక్షంలో మంగళవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని యదవ సంఘం భవన్‌లో చర్చ వేదిక నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి అల్లి వేణుయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గోపాల్‌రెడ్డి నామినేషన్

నల్లగొండ టౌన్,ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా సోమవారం నార్కట్‌పల్లి మండలానికి చెందిన కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగానామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయులందరూ మూస పద్ధతిని వీడి కొత్త ఒరవడికి నాంది పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

(5వ పేజీ తరువాయి)

పింగళి శ్రీపాల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర నాయకులతోపాటు, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు హాజరై భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. సోమవారం చివరి రోజున ప్రధాన అభ్యర్థుల తరుపున రెండో సెట్ నామినేషన్లు దాఖలు కాగా, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల సందర్భంగా పట్టణంలో ఉపాధ్యాయ సంఘాలు ర్యాలీలు నిర్వహించడంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎటుచూసినా ఆయా సంఘాల జెండాలు, కార్యకర్తలతో సందడి నెలకొంది.

మొత్తం 25,797 మంది ఓటర్లు

ఎమ్మెల్సీ నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం 4గంటల వరకు ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగింది. చివరికి తొలగింపులు, చేరికల అనంతరం తుది జాబితాను రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు. మొత్తం 12 జిల్లాల్లోని 191 మండలాల్లో విస్తరించిన ఈ నియోజకవర్గంలో 200 పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. సోమవారం సాయంత్రం నాటికి 25,797 ఓట్లు నమోదవగా, అందులో పురుషులు 15,483, మహిళా ఓటర్లు 10,314 మంది ఉన్నారు. అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,215 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా సిద్దిపేట జిల్లాలో 166 మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండలో 4,683, సూర్యాపేటలో 2,664, యాదాద్రిలో 984 మంది ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో 4,089, భద్రాద్రి 2,022, ములుగులో 628, భూపాలపల్లి 329, మహబూబాబాద్ 1,663, వరంగల్ 2,352, జనగామ జిల్లాలో 1,002 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు.


ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించిన ఎంపీ రఘువీర్



నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈఎస్ఐ ఆసుపత్రిని నెలకొల్పాలని లోక్‌సభ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి కోరారు. సోమవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. మాజీ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇందుకోసం ప్రతిపాదించగా, మంజూరుకు అంగీకరించారని, కానీ నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులివ్వలేదని పేర్కొన్నారు. తమ నియోజకవర్గంలో దాదాపు 2.25 లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు ఉన్నారని, సిమెంట్ పరిశ్రమలు, అందులో పనిచేసే కార్మికులు పెద్దసంఖ్యలో ఉన్న నియోజకవర్గం కాబట్టి తమ నియోజకవర్గ పరిధిలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని ఎంపీ కేంద్రాన్ని కోరారు.

మంచు తెర



యాదాద్రి-భువనగిరి జిల్లాలో సోమవారం ఉదయం మంచు కురిసింది. భూదాన్ పోచంపల్లి పట్టణంలోని రహదారులను, వరి పంట పొలాలను మంచు కమ్మేసింది. ఈ మంచు తెరలు ఉదయం 10 గంటల వరకు ఉండడంతో బాటసారులు, రహదారులకు అడ్డంకిగా మారింది. పచ్చని పొలాలు, ప్రకృతి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

● భూదాన్‌పోచంపల్లి,(ఆంధ్రజ్యోతి)

ప్రయాణికుల భద్రత, కార్మికుల ఆరోగ్యమే

సంస్థ లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

బ్యాడ్జిని పరిశీలిస్తున్నాం. సెలక్ట్ అయిన తరువాత హైదరాబాద్‌లోని హకీంపేట జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో రెండు నెలల పాటు శిక్షణ ఇస్తున్నాం. సేఫ్ డ్రైవింగ్ కోసం పల్లెటూర్లతో పాటు హైవేలు, ఘాట్ రోడ్లుల్లో శిక్షణ ఇస్తున్నాం.

ఆం: డ్రైవర్, కండక్టర్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి?

ఆర్ఎం: కండక్టర్ పోస్టులు ఖాళీగా లేవు. సరిపడా సిబ్బంది ఉన్నారు. డ్రైవర్ పోస్టులు మాత్రం 60 నుంచి 70 వరకు ఖాళీగా ఉన్నాయి. త్వరలోనే సంస్థ రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ ఇవ్వనుంది.

ఆం: రీజియన్‌కు ఎలక్ట్రికల్ బస్సులు ఎప్పుడు వస్తాయి?

ఆర్ఎం: ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాం. నల్లగొండకు 72, సూర్యాపేటకు 64 బస్సులు త్వరలో రానున్నాయి. నల్లగొండ, సూర్యాపేట డిపోల పరిధిలో ఎలక్ట్రికల్ బస్సుల చార్జింగ్ పాయింట్ల కోసం 33కేవీ లైన్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఒకసారి చార్జింగ్ చేసిన బస్సు ఎలాంటి అంతరాయం లేకుండా 300 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది.

ఆం: మహిళా కండక్టర్లకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

ఆర్ఎం: మహిళా కండక్టర్లకు సంస్థ పలు సౌకర్యాలు కల్పిస్తోంది. లేట్ అవర్స్ డ్యూటీ కాకుండా ఇబ్బంది లేకుండా డ్యూటీ కేటాయిస్తున్నాం. వీక్లీ ఆఫ్‌లతో పాటు స్పెషల్ ఆఫ్‌లు కూడా ఉన్నాయి. ప్రతీ డిపోలో మహిళా కండక్టర్లకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేశాం.

అపరిచితుల సమాచారం ఇవ్వాలి

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ మునిసిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని మాజీ కౌన్సిలర్ శ్రీను కోరారు. రెండు రోజులుగా అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను పట్టుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. పట్టపగలే చోరీ చేసే వారిని గుర్తించేందుకు ఫ్లైఓవర్ యూత్ గస్తీ తిరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఓటరు జాబితా విడుదల

కనగల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాల ఓటరు జాబితాను ఎంపీడీవో జయరాం సోమవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఓటరు జాబితాను నోటీస్ బోర్డులో ఓటర్లకు అందుబాటులో ఉంటుందని, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సుమలత, సూపరింటెండెంట్ అండాలు, సీనియర్ అసిస్టెంట్ రాములు, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధన్‌బాయి ఉన్నారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

● డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి



స్టాల్స్ నిర్వహించిన ఝాన్సీరాణి తదితరులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని డీఆర్‌డీవో వై. శేఖర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో వారం రోజులుగా జి ల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్ ము గింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు. స్వయం సహాయక సంఘాలు సభ్యులు ద్వారా చేనేత, పచ్చ డ్లు, వన్ గ్రామ అర్నమెంట్స్, మట్టి పాత్రలను విక్రయించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బ లోపేతం అవుతారని పేర్కొన్నారు. అదేవిధంగా స్టాల్స్ నిర్వహించిన వారికి ఆఫీస్ సిబ్బందికి ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

● కల్యాణాన్ని తిలకించి పరవశించిన భక్తులు
● ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు



కల్యాణానికి హాజరైన భక్తులు, (ఇన్‌సెట్‌లో) శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా కన్నుల పండువగా జరిగింది. జిల్లా కేంద్రంలోని వీటీకాలనీలో గల వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా వేద పండితులు మురళీశర్మ, బాస్వంతశర్మ, మూర్తి, ఆలయ ప్రధానార్చకులు మహంకాళి పవన్‌శర్మ, సాయిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికలోకి సకల ఆభరణాలతో స్వామి అమ్మవార్ల అలంకరించి ఆశీనులను చేశారు. వేద మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా కల్యాణ తంతును నడిపించారు. మంగళ వాయిద్యాలు మోగుతుండగా, భక్తుల గోవింద నామ స్మరణలు, హర్షధ్వానాల మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేసే ఘట్టాన్ని చూడముచ్చటగా నిర్వహించారు. అంతకుముందే స్వామి, అమ్మవార్లను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో మనోహరంగా అలంకరించి కల్యాణ వేదికపైకి తీసుకువచ్చారు. కల్యాణతంతులో భాగంగా ముందుగా శాస్త్రోక్తంగా పుణ్యాహవాచనం, కంకణ ధారణ, రక్షాబంధన్, జీలకర్ర బెల్లం, కల్యాణం, తలంబ్రాలు వంటి పర్వాలను నేత్రానందంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలకు కాలనీవాసులు, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు. దీంతో ఆలయమంతా భక్తులతో సందడి చేసింది. కల్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులందరికీ అన్నదాన ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కేవీఎల్ నరసింహమూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు మాజీ కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణమూర్తి, నూకల జైపాల్‌రెడ్డి, మేడం ప్రభాకర్, చెల్లా లింగారెడ్డి, జనార్దనచారి, నాగులపల్లి శ్యాంసుందర్, కృష్ణమాచారి, నాగార్జున, కృష్ణయ్య, ప్రభాకర్, గిరిజ, లక్ష్మీ, అంజమ్మ, సుమలత, భారతి, జ్యోతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠినచర్యలు

● తహసీల్దార్ రాములు


అఖిలపక్ష నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాములు

గట్టుప్పల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాములు అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న స్థలాన్ని తిరిగి రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకునేందుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆస్పత్రి, పలు శాఖల భవనాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. మండల అభివృద్ధి కోసం అన్ని పార్టీల నాయకులు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆక్రమణ కు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి త్వరలోనే హద్దులు నా టుతామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటే శం, మాజీ సర్పంచ్ నామ జగన్నాథం, పలు పార్టీల నాయకులు కర్నాటి సుధాకర్, ఎండీ రబ్బాని, ఆర్ఐ సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి షఫీ తదితరులు పాల్గొన్నారు.

'వెల్మకన్నె గ్రామపంచాయతీని ఎస్సీకి రిజర్వ్ చేయాలి'

గట్టుప్పల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): గట్టుప్పల్ మండలంలో వెల్మకన్నె గ్రామపంచాయతీని రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీకి రిజర్వ్ చేయాలని ఆ గ్రామ దళిత నాయకులు ఆవుల యాదయ్య, రాంపల్లి తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో 70 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీకి ఎన్నికల జరుగుతున్నాయని, కానీ ఒక్కసారి కూడా ఎస్సీకి రిజర్వేషన్ కాలేదని అన్నారు. జనరల్, జనరల్ మహిళ, బీసీ, బీసీ మహిళలకు మాత్రమే రిజర్వేషన్ చేసినట్లు తెలిపారు. గ్రామంలో 32 శాతం మంది దళితులు ఉన్నట్లు పేర్కొన్నారు. కాని ఇంతవరకు ఎలాంటి రాజకీయ ప్రాతినిధ్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలోని ఎస్సీలంతా ఒక తాటిపైకి వచ్చి గ్రామపంచాయతీని ఎస్సీ రిజర్వు మార్చేలా పోరాటం చేస్తామన్నారు. త్వరలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో పాటు అన్ని పార్టీల నాయకత్వాన్ని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో శంకరయ్య, ఆవుల ప్రేమ్ సుందర్, బీమనపల్లి సైదులు, బీమనపల్లి శంకర్, పసుపులేటి రవీంద్రబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టేకుమట్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


కాప్పోలులో వరి పంటను పరిశీలించి రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారి పురుషోత్తం

కేతేపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత యాసంగి వరిలో చీడ పీడల నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో బి.పురుషోత్తం సూచించారు. మండలంలోని తుంగతుర్తి, కొప్పోలు గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. వరిలో వచ్చిన ముందస్తు పొట్టదశను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరకు మంచు ప్రభావం అధికంగా ఉండటం వల్ల పంట పెరుగుదల లోపించిందని తెలిపారు. యాసంగి వరి సాగుకు అవసరమైన నారు పెంపకాన్ని నవంబరు 15 నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు మాత్రమే చేపట్టాలన్నారు. దీనికన్నా ముందుగా నార్లు పెంచడం, నాట్లు వేయడం వల్ల అధిక మంచు, చలి ప్రభావంతో పంట పెరుగుదల లేక ముందస్తుగా పొట్టదశకు చేరుతుందన్నారు. ఆయన వెంట రైతులు వల్లపు మల్లయ్య, అలకుంట్ల బుచ్చయ్య, సోమయ్య ఉన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

గట్టుప్పల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): గట్టుప్పల్ మండలంతో పాటు పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రి సమయంలో ఎవరైనా రోడ్లపై మద్యం తాగినా, గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించినా వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కెనపల్లికి చెందిన ఆకుల మణెమ్మ ఇటీవల మృతిచెందింది. మణెమ్మ కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య చేసిన రూ.10వేల ఆర్థిక సాయాన్ని మృతురాలి భర్త ఆకుల యాదయ్యకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, ముద్దం శంకరయ్య, బందారపు వెంకన్న, కోణం సత్యం పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు డీసీసీ అధ్యక్షుడి పరామర్శ

కేతేపల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కేతేపల్లిలో ఇటీవల మృతి చెందిన జటంగి లింగమ్మ కుటుంబాన్ని సోమవారం డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతురాలు లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులైన మాజీ జడ్పీటీసీ లక్ష్మమ్మ, గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటనర్సయ్యయాదవ్‌లను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ డైరెక్టర్లు ఎస్‌కె.లతీఫ్, బయ్యా ముత్తయ్య నాయకులు ఎ.మహేందర్‌రెడ్డి, జె.మల్లయ్య ఉన్నారు.

చెర్వుగట్టులో కంచర్ల దంపతుల పూజలు


చెర్వుగట్టులో పూజల్లో పాల్గొన్న నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల దంపతులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు సోమవారం నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ప్రధానాలయంలోని మూలవిరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, శోభ దంపతులు, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, రేగట్టె మహేందర్‌రెడ్డి, మెండు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కొండల్ రెడ్డి, పక్కన ఎస్ఐ సైదులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నేటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో పయనించి అన్ని రంగాల్లో రాణించాలని శాలిగౌరారం సీఐ కె.కొండల్‌రెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన - యువతేజం కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం జడ్పీ హైస్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కబడ్డీ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. వల్లాల మోడల్ స్కూల్ జట్టు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి శాలిగౌరారం నేతాజీ యూత్ క్లబ్ జట్టు, తృతీయ బహుమతి వల్లాల మోడల్ స్కూల్‌కు జట్టు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.సైదులు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పీడీలు గంగాధర్, అంజయ్య, జ్యోతి, బొడ్డు మల్లేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్టు నీడన మధ్యాహ్న భోజనం వడ్డింపు

మునుగోడు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మునుగోడు హైస్కూల్‌లో 'ఆరు బయటనే మధ్యాహ్న భోజనం' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాలను ఎండలో కాకుండా చెట్టు నీడన ఉంచి విద్యార్థులకు వడ్డించారు. దీంతో ఎండ తాకిడి నుంచి తాత్కాలికంగా కొంతమేర విముక్తి కలిగిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చెట్టు నీడన ఉంటే వివిధ రకాల పక్షులు రెట్ట వేస్తే మళ్లీ ఇబ్బందేనని వాపోతున్నారు. మరోపక్క విద్యార్థులు దుమ్ము, ధూళి మధ్య చెట్టు నీడన నేలపైన కూర్చుని భోజనం చేస్తున్నారు. ఆరుబయట వంటలు వడ్డించే నిర్వహణ పనులను వంటశాల భవనంలో శాశ్వతంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నకిరేకల్ సీఐపై చర్యలు తీసుకోవాలి

రామగిరి, నల్లగొండ, ఫిబ్రవరి, 10(ఆంధ్రజ్యోతి): తమను మానసికంగా ఇబ్బందులు పెడుతున్న నకిరేకల్ సీఐ రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మచ్చపోతుల వెంకన్న జిల్లా ఉన్నతాధికారులను కోరారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటికల్ గ్రామానికి చెందిన నోముల సైదులు పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుండగా వారి మీద చర్యలు తీసుకోవాలన తన భార్య సరితతో కలిసి సీఐ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేసినట్లుత తెలిపారు. వారి వద్ద నుంచి లంచాలు తీసుకొని తమ మీదనే కేసులు పెట్టి జైలుకు పంపాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ మల్టీ జోన్2 పోలీస్ కమిషనర్ ఫిర్యాదు చేయగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించి తమను పట్టించుకోలేదని విమర్శించారు. అక్రమాలకు పాల్పడుతున్న సీఐపై చర్యలు తీసుకోకపోతే ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

● జిల్లా ఎన్నికల సహాయ అధికారి మున్నయ్య


తమ్మడపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్నయ్య

మర్రిగూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల ప్రాదేశిక ఎన్నికలు ఏ సమయంలోనైనా రావచ్చని, అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారి మున్నయ్య అన్నారు. ఎన్నికలు త్వరలో జరగనున్నందున సోమవారం యరగండ్లపల్లి, తమ్మడపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించారు. ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవడం కోసం ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా విద్యుత్, నీటి వసతి, ఎన్నికలకు కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో 58 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను రెండు రోజుల్లో తనిఖీ చేసి ఆ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వారి వెంట వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

● మాజీ ఎమ్మెల్యే లింగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజాపాలనలో ప్రజలకు చేకూరింది ఏమీలేదన్నారు. కులగణన పూర్తిగా తప్పుల తడకగా ఉందని, ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ప్రజలు మరల బీఆర్ఎస్‌ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి ఐక్యంగా పనిచేస్తే భవిష్యత్ అంతా బీఆర్ఎస్ పార్టీదేనన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సింహ, దాసరి సంజయ్, నోముల వెంకటేశ్వర్లు, రాచకొండ యాదయ్య, గుర్రం సైదులు, వీరెల్లి ప్రసాద్, గాజుల బుచ్చమ్మ, భవాని, రాములు, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, అయితగోని సైదులు, పనస సైదులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి : ఏఈ


లెంకలపల్లిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏఈ వెంకటేశ్వర్లు

మర్రిగూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం ప్రారంభమవుతున్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. సోమవారం మండలంలోని లెంకలపల్లి, కొట్టాల, మేటిచందాపురం పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. భగీరథ నీరు సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున ప్రజలు నీటి కుళాయిల వద్ద నీటిని ఓపెన్ చేసి వదిలివేయవద్దని సూచించారు. అనంతరం మినీ ట్యాంకులను, కుళాయిలను పరిశీలించారు. ఆయన వెంట పలు గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

కానుగ చెట్టు కింద రాతి విగ్రహం


నాగసర్పం శిల

మునుగోడు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మునుగోడు హైస్కూల్ ఆవరణలో రాతిపై నాగసర్పాల చెక్కిన విగ్రహం లభ్యమైంది. ఆర్ అండ్‌బీ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ప్రహరీ తవ్వకాల్లో పురాతన రాతిపై నాగసర్పాల విగ్రహం ఇటీవల బయటపడింది. ఆ విగ్రహాన్ని నిర్వాహకులు అక్కడే వదిలేశారు. విద్యార్థులు ఆడుతుండగా కనిపించటంతో అక్కడి నుంచి తీసి స్కూల్ ప్రధాన ద్వారం పక్కన ఉన్న వంటశాల ఎదురుగా కానుగు చెట్టు నీడన ఉంచారు.

'ఎస్సీ'ఏ' గ్రూపులో అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలి'

నకిరేకల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఏ గ్రూపులో చేర్చబడిన అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకుడు పర్వతం ఆంజనేయులు డిమాండ్ చేశారు. నకిరేకల్ పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన ప్రభుత్వం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టడం సంతోషకరమన్నారు. కానీ అభివృద్ధి చెందిన కులాలను ఏ గ్రూపులో చేర్చడం తగదని అన్నారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు చెలమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి, బాణాల వెంకన్న, కడమంచి వెంకటయ్య, నిడిగొండ రామచంద్రు, వానరాశి నారాయణ, వెంకన్న, బొందయ్య, వేముల బుచ్చయ్య, ఆంజనేయులు, యాదగిరి, యాదగిరి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మృతి తీరనిలోటు


యాపలగూడెంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డికి నివాళులర్పిస్తున్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

● శాసనమండలి ఛైర్మన్ గుత్తా

తిప్పర్తి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండలం ఉమ్మడి మామిడాల గ్రామ మాజీ సర్పంచ్ కందిమళ్ల రాజిరెడ్డి(78) మృతి చెందడం పార్టీకి, ఇటు గ్రామానికి తీరని లోటని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మామిడాల గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించి సోమవారం ఉదయం యాపలగూడెంలోని తన స్వగృహంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాసనమండలి ఛైర్మన్ మృతుని నివాసానికి వెళ్లి మృతుడిని పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన పార్టీకి చేసిన సేవలను, గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, జాకటి మోష, ఊట్కూరి సందీప్‌రెడ్డి, బొల్లెద్దు అంబేడ్కర్‌నాగారాణి, నలపరాజు శ్రీనివాస్, రాగి మురళి, కందుల సైదులు, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీకి సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యారంగాన్ని ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేస్తున్నారని విమర్శించారు. విద్యారంగ సమస్యలపై సమాఖ్య కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని శంకర్ పిలుపునిచ్చారు. సమావేశంలో నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, తనుష్, రిత్విక్, సిద్ధు, రాఘవేంద్ర, జీవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 । కనిష్ఠం 19.0



తాళిబొట్టు చూపుతున్న అర్చకులు

కల్యాణం కమనీయం

పాతగుట్ట లక్ష్మీనృసింహుల తిరుకల్యాణోత్సవం

భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు

యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, వివిధ రకాల పుష్పాలంకృత బ్రహ్మోత్సవ కల్యాణ మండపంపై నారసింహుడు, సకల జనావళికి సిరిసంపదలు ప్రసాదించే లక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలను అధిష్ఠింపజేసి కల్యాణ వేడుకలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి, అమ్మవారి కల్యాణాన్ని తిలకించారు.

●6లో..





నామినేషన్ దాఖలుచేస్తున్న పూల రవీందర్, చిత్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జాజుల

ముగిసిన నామినేషన్ల ఘట్టం

» నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 23 నామినేషన్లు
» నేడు పరిశీలన, 13న ఉపసంహరణకు గడువు
» చివరి రోజు ర్యాలీగా వచ్చి నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన అభ్యర్థులు
» గడువు ముగిసేనాటికి 25,797 మంది ఓటర్ల నమోదు

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికకు నామినేషన్ల ఘట్టం ముగిసింది. సోమవారం సాయంత్రం లోగా మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఒక్కరోజే 18 మంది, 27 సెట్లు నామినేషన్లు సమర్పించారు. ఫిబ్రవరి 3నుంచి మొదలైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన ఉండగా, గురువారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదే రోజు సాయంత్రం బరిలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్లు దాఖలు చేసినవారిలో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్, ఇతర వామపక్ష సంఘాల మద్దతుతో బరిలో దిగగా, పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్‌టీయూ మద్దతుతో పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా పులి సర్వోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ మద్దతుతో పింగిళి శ్రీపాల్‌రెడ్డి పోటీచేస్తున్నా రు. బీసీ నినాదంతో మాజీ ఎమ్మెల్సీ పూలర వీందర్ బరిలో దిగగా, ఆయనకు కాంగ్రె‌స్‌కు చెందిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంక్షేమ సంఘం నేతలు మద్దతు ప్రకటించారు. వీరితో పాటు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ డీఈవో యేలే చంద్రమోహన్, పన్నాల గోపాల్‌రెడ్డి, దామోర బాబూరావు, లింగిడి వెంకటేశ్వర్లు,తాటికొండ వెంకటరాజయ్య, ఎస్.సుందర్‌రాజ్, జెట్టి శంకర్, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తమరెడ్డి, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్,తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు.

చివరిరోజు భారీ ర్యాలీలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి పోటీచేస్తున్న అభ్యర్థులు సోమవారం భారీ ర్యాలీలతో వచ్చి నామినేషన్ పత్రాలు సమర్పించారు. బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆ పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీ.ఎన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి..

- మిగతా 7వ పేజీలో...

నేడు నామినేషన్ల పరిశీలన

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి వచ్చిన నామినేషన్లను మంగళవారం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ పత్రాలు పరిశీలించి అన్ని సరిపోలితేనే చెల్లినట్లుగా ప్రకటిస్తారు. ఏవైనా ధ్రువపత్రాలు, రికార్డులు, అభ్యంతరాలు ఉంటే పరిశీలిస్తారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు చెల్లిన నామినేషన్లు, తిరస్కరించిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారు. గురువారం సాయంత్రం 4గంటలవరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి వెల్లడిస్తారు. ఈనెల 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3వ తేదీన కౌంటింగ్ నిర్వహిస్తారు.

పెద్దగట్టు జాతరకు పనులు చకచకా



గుట్ట కింది భాగంలో ఉన్న చెరువు చుట్టూ వేసిన ఇనుప ఫెన్సింగ్

» ఆరు రోజుల్లో జాతర ప్రారంభం
» చెరువు చుట్టూ కర్రలతో ఫెన్సింగ్
» గుడి చుట్టూ చలువ పందిళ్లు

రెండేళ్లకోసారి నిర్వహించే జాతర కోసం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి దేవాలయం(పెద్దగట్టు) ముస్తాబవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.5 కోట్లతో పనులు చకచకా సాగుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు జిల్లా అధికారులు ఆలయాన్ని సందర్శించారు. జాతర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు మరో ఆరు రోజులే ఉండటంతో ముమ్మరంగా పనులు సాగిస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యం, చెరువులో సమృద్ధిగా నీరు ఉండటంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చలువ పందిళ్లతో పాటు పెద్దగట్టు వెళ్లే రహదారికి మరమ్మతులు చేసి విస్తరించారు. చెరువు కట్టపై ముళ్లచెట్లను తొలగించి, బాట వేశారు. గతంలో పార్కింగ్, ఇతర అవసరాల కోసం 48 ఎకరాలు సేకరించగా, ఈ పర్యాయం 76 ఎకరాలను తాత్కాలికంగా సేకరించారు.

●7లో..

పరిషత్ ఓటర్లు 10.77లక్షలు

33 జడ్పీటీసీ స్థానాలు, 352 ఎంపీటీసీ స్థానాలు ఖరారు




జడ్పీ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సిబ్బంది

నల్లగొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పరిషత్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. సోమవారం సాయంత్రం నల్లగొండ జిల్లాలో పరిషత్ ఓటర్ల తుది జాబితాను అధికారులు ప్రదర్శించారు. జిల్లాలో 33 మండలాలకు 33 జడ్పీటీసీ స్థానాలను, 352 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. మండలాల వారీగా మొత్తం పరిషత్ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల జాబితాను సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి ప్రదర్శించారు. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మహిళా ఓటర్లు 5,44,429 మంది ఉండగా, పురుష ఓటర్లు 5,33,333 మంది ఉన్నారు. ఇతరులు 55 మంది నమోదయ్యారు. మిర్యాలగూడ జడ్పీటీసీ స్థానం పరిధిలో అత్యధికంగా 55,962 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా గుడిపల్లి మండలంలో 12,452 మంది ఓటర్లు ఉన్నారు.

జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
అడవిదేవులపల్లి	05	7395	7376	0	14771
అనుముల	07	10779	11414	1	22194
చందంపేట	09	16008	15083	1	31092
చండూరు	08	12118	12201	0	24319
చింతపల్లి	14	22570	22732	2	45304
చిట్యాల	12	17905	18074	0	35979
దామరచర్ల	14	20212	20767	3	40982
దేవరకొండ	11	17937	17797	1	35735
గట్టుప్పల్	05	7883	7825	0	15708
గుడిపల్లి	05	6175	6278	0	12453
గుండ్లపల్లి	13	21407	21531	2	42940
గుర్రంపోడు	12	19137	19785	2	38924
కనగల్	12	18202	18484	0	36686
కట్టంగూరు	13	18696	18943	0	37639
కేతేపల్లి	11	15218	16042	1	31261
కొండమల్లేపల్లి	09	15129	14706	3	29838
మాడుగులపల్లి	10	14867	15751	0	30618
మర్రిగూడ	10	15215	15632	0	30847
మిర్యాలగూడ	19	27488	28467	7	55962
మునుగోడు	13	18959	19030	0	37989
నకిరేకల్	09	13280	13576	2	26858
నల్లగొండ	13	19183	20067	0	39250
నాంపల్లి	11	17846	18453	1	36300
నార్కట్‌పల్లి	15	21621	22359	1	43981
నేరేడుగొమ్ము	06	10173	9769	3	19945
నిడమనూరు	13	17635	18682	1	36318
పీఏపల్లి	10	13940	13845	6	27791
పెద్దవూర	11	16889	17507	8	34404
శాలిగౌరారం	13	20200	20652	3	40855
తిప్పర్తి	09	13529	14227	0	27756
తిరుమలగిరిసాగర్	11	17603	17848	3	35454
త్రిపురారం	12	18087	18857	4	36948
వేములపల్లి	07	10047	10669	0	20716
మొత్తం	352	5,33,333	5,44,429	55	10,77,817

క్రమంగా తగ్గుతోన్న సాగర్ నీటిమట్టం

543.80 అడుగులకు చేరిక



సాగర్ జలాశయం ప్రస్తుత పరిస్థితి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజుకు అర అడుగు చొప్పున తగ్గుతోంది. ప్రస్తుత నీటి సంవత్సరంలో (గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది మే వరకు) సాగర్ ప్రాజెక్టుకు జూలై 29 నుంచి వరద రాక మొదలైంది. ఆగస్టు 5వ తేదీ నుంచి సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సుమారు రెండు నెల లు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు నవంబరు నుంచి కేవలం కుడి, ఎడమ కాల్వలకు, జలవిద్యుత్ కేంద్రాలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత ఏడాది డిసెంబరు నుంచి వారబంధీ విధానంలో ఎడ మ కాల్వకు నీటిని విడుదల చేస్తుండగా, కుడి కాల్వకు మాత్రం నిరంతరాయంగా నీటి విడుద ల కొనసాగింది. దీంతో సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజుకు అడుగు చొప్పున తగ్గుతూ వా రం రోజుల క్రితం 549.30 అడుగులుగా ఉన్న నీటిమట్టం సోమవారం సాయంత్రానికి 543.80 అడుగులకు చేరింది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 543.80 అడుగులు (196.3356 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,541 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,032 క్యూసెక్కులు నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,200 క్యూసెక్కులు, వరద కాల్వకు 280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 25,093 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి ఎటువంటి నీటి రాక లేదు.

వారం రోజులుగా సాగర్ నీటి నిల్వలు ఇలా

తేదీ	నీటి మట్టం (అడుగుల్లో)	టీఎంసీల్లో
04	549.30	208.2284
05	548.50	206.4835
06	547.80	204.9520
07	546.90	203.0006
08	545.90	200.8378
09	544.90	198.6870
10	543.80	196.3356



చిట్యాల మండలం నేరడ వద్ద బ్రాహ్మణవెల్లెంల ఎడమకాల్వ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

'బ్రాహ్మణవెల్లెంల' నీటితో

చెరువులు నింపాలి : కలెక్టర్

నల్లగొండ, నార్కట్‌పల్లి, దామరచర్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ఎడమగట్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వ నుంచి నీటిని విడుదలచేసి వారం రోజుల్లో ఔరవాణి, అప్పాజిపేట, దోమలపల్లి, కాకులకొండారం, నర్సింగ్‌భట్ల చెరువులను నింపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్, ఉదయసముద్రం ఎడమ కాల్వ తవ్వకం పనులను, చిట్యాల మండలం నేరడ వద్ద, నార్కట్‌పల్లి మండలంలోని చౌడంపల్లి పెద్దబాయికుంట చెరువును ఆమె పరిశీలించారు. ఉదయ సముద్రం పంప్‌హౌస్ నుంచి బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ, అన్నపర్తి, బుద్ధారం, చర్లపల్లి భీమసముద్రానికి గొలుసుకట్టుగా ఉన్న చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ విరలేశ్వర్, ఏఈ నవీన్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, మెగా సంస్థ ప్రతినిధి యుగంధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊశయ్య, తదితరులు ఉన్నారు. అదేవిధంగా దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఉన్నారు.

ఎన్‌క్యూఏఎస్ కోసం

చర్యలు తీసుకోవాలి

జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్




ఎల్లారెడ్డిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ నాణ్యతా హామీ పత్రం (ఎన్‌క్యూఏఎస్) కోసం అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔషధాల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యపర సేవలందించడంలో మన్ననలు పొందాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్ వీరారెడ్డి, మమత, మధుసూదన్, శేఖర్, నిర్మల తదితరులు ఉన్నారు. అనంతరం చెర్వుగట్టు దేవస్థానాన్ని దర్శించుకొని మూలవిరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు కల్యాణి, బుసిరెడ్డి అరుంధతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రత, కార్మికుల ఆరోగ్యమే

సంస్థ లక్ష్యం

» నిత్యం 620 బస్సులతో సేవలు
» ఎలక్ట్రికల్ బస్సుల కోసం ఇప్పటికే ప్రతిపాదనలు
» ఆర్టీసీ ఆర్ఎం కె.జానిరెడ్డితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజియన్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సేవలు, భద్రతా పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.. ప్రతీ రోజు 620 బస్సుల(షెడ్యూల్) ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నాం.. 2.50లక్షల కిలో మీటర్లు బస్సులు నడిపిస్తున్నాం.. వీటిని 3లక్షల మంది ప్రయాణికులు వినియోగించుకుంటున్నారు.. సంస్థకు ప్రతీ రోజు రూ.1.40కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది.. అని ఆర్టీసీ ఆర్ఎం కె.జానిరెడ్డి అన్నారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా...

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీ సేవలు ఎలా ఉన్నాయి?

ఆర్ఎం: ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రణాళికలు, సలహాలు, సూచనలు, నిర్ణయాలతో సంస్థ లాభాల బాటలో పయనిస్తోంది. ఎప్పటికప్పుడు సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలతో రీజియన్ అభివృద్ధి పథంలో పయనిస్తోంది.

ఆం: కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఎం: ప్రయాణికుల మన్ననలు పొందడం, వారిని గౌరవించడంతో పాటు కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్యానికి సంస్థ పెద్దపీట వేస్తోంది. నల్లగొండలో ఉన్న ఆర్టీసీ డిస్పెన్సరీలో డాక్టర్‌తో పాటు సిబ్బంది ఉన్నారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇస్తారు. హైదరాబాద్‌లోని తార్నాకలో అధునాతమైన పరికరాలతో కూడి ఆస్పత్రి ఉంది.గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కింద ఎంప్లాయిస్‌కు సేవలు అందిస్తున్నాం. 45 ఏళ్ల లోపు ఉన్న కార్మికులకు మూడు సంవత్సరాల కొకసారి పీరియాడికల్ మెడికల్ చెకప్ చేస్తుండగా,45 ఏళ్లుదాటిన వారికి ఏటా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ఆం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలేంటి?

ఆర్ఎం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సురక్షితమైన ప్రయాణం కోసం రిక్రూట్‌మెంట్ సమయంలోనే డ్రైవర్లకు 18నెలల హెవీ లైసెన్స్‌తో పాటు...

- మిగతా 7వ పేజీలో...

ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం రేపు

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటంలో భాగంగా ఈ నెల 12వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ పేర్కొన్నారు. కొండమల్లేపల్లిలో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సీతయ్యమాదిగ, ప్రసాద్‌మాదిగ, సహదేవ్ పాల్గొన్నారు.

ఎప్పుడు కూలుతుందో?


శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం

- డిండి జడ్పీ హైస్కూల్‌లో తిష్ట వేసిన సమస్యలు
- ఆదరణ కోల్పోయిన నిజాం కాలం నాటి పాఠశాల
- పట్టించుకోని అధికారులు

డిండి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలంగా సమస్యలు తిష్టవేశాయి. డిండి ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి నిజాం ప్రభుత్వం 1942లో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. ఇదే పాఠశాలను 1958లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు చేర్చుకొని ఎంతోమంది ఉన్నత స్థాయిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఎందరికో ఓనమాలు నేర్పిన పాఠశాల క్రమంగా ఆదరణ కోల్పోయింది. ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో కళకళలాడిన పాఠశాల విద్యార్థుల సంఖ్య నేడు 170కి తగ్గింది. ఏళ్ల గడిచిన పాఠశాల ప్రహరీ నిర్మాణం పూర్తికాలేదు. నిజాం కాలంనాటి భవనం శిథిలావస్థకు చేరుకుంది. పెచ్చులు ఊడి మీద పడుతుండటంతో అధికారుల సూచన మేరకు ఆ భవనంలో తరగతులు నిర్వహించడం లేదు. పాఠశాల ప్రహరి లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.


శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం

పాఠశాలలో నెలకొన్న సమస్యలు

పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థులు ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. 2020లో స్వచ్ఛభారత్ మిషన్‌లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు (ప్లైవుడ్‌తో చేసినవి) ఎండకు ఎండి, వానకు తడిసి శిథిలావస్థకు చేరాయి. నైట్ వాచ్‌మన్ పదవీ విరమణ చేసి ఐదేళ్లు కావస్తున్నా నూతన నియామకం చేపట్టలేదు. దీంతో రాత్రివేళలో కాపలా లేక పాఠశాలలో విలువైన వస్తువులకు భద్రత లేకుండా పోయింది.

పాఠశాలలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకం చేపట్టలేదు. జీవశాస్త్రం 1, తెలుగు 1, ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుల సంఖ్య 4కు గాను 2 ఖాళీలు, గణితం 3 పోస్టులకు గాను 1 ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు ఏళ్ల తరబడి నైట్ వాచ్‌మన్, ఆఫీస్ సబార్డినేట్, స్వీపర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.

చెట్ల కింద కూర్చుంటున్నాం



తరగతి గదులు కూలి పోయాయి. చదువుకునేందుకు గదులు లేక చెట్ల కిందనే పాఠాలు నేర్చుకుంటున్నాం. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి.

-మాధవి, 10వ తరగతి విద్యార్థిని

సమస్యల పరిష్కారానికి కృషి

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం జరిగింది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లాను. వాటి పరిష్కారానికి కృషి చేస్తా.

- ఎంఈవో గోప్యానాయక్

చెట్లకిందే విద్యాభ్యాసం

అదనపు గదులు లేక చెట్ల కిందనే విద్యాబోధన కొనసాగుతోంది. 2022-23 లో మన ఊరు, మనబడి పథకంలో మంజూరైన అదనపు తరగతి గదులు అసంపూర్తిగా ఉన్నాయి. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చకపోవడంతో విద్యార్థులకు మరో ప్రమాదం పొంచి ఉంది. తాగునీటి ఇబ్బందిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో రోజువారీగా నీటి సరఫరా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రహరీ అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో పందులు, కుక్కలు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. మరుగుదొడ్ల వద్ద నీటి ట్యాంకులు ఉంచేందుకు ఏర్పాటు చేసిన ఇనుప స్టాండ్‌లను, ప్లాస్టిక్ ఇనుప నల్లాలను బిగించిన ప్రతిసారీ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోతున్నారు. పాఠశాలలో


మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ఆవరణలో చుట్టూ రక్షణ వలయం లేని రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం నెలకొంది.

వానాకాలం నాటికి టేలెండ్ భూములకు నీరు

● *జి.కరుణాకర్, ఎన్నెస్పీ ఈఈ, డివిజన్ 2, మిర్యాలగూడ*

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)


కరుణాకర్

నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద నిర్దేశించిన ఆయకట్టు చివరి భూములకు నీరందకపోవడంతో ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు భూములకు సాగర్ నీరు అందించేందుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా పనిచేయని లిఫ్టుల మరమ్మతులతో పాటు మిర్యాలగూడ డివిజన్‌లో నాగార్జున సాగర్ నియోజకవర్గం లో నెల్లికల్, మిర్యాలగూడ నియోజకవర్గంలో దున్నపోతుల గండి, కేశవపురం, బొ త్తలపాలెం, వజీరాబాద్, వీర్లపాలెం ఎత్తిపోతల నిర్మాణం చేపట్టింది. వీటి ద్వారా ఆయకట్టు చివరి భూమలకు నీరందించడమే కాకుండా నూతనంగా వేలాది ఎకరాల భూములను సాగులోకి తీసుకురానుంది. ఇప్పటికే సాగర్ కాల్వపై ఐడీసీ, ఎన్నెస్పీ కింద చేపట్టిన లిఫ్టులు పనిచేయకపోవడం, వాటి నిర్వహణ భారం మోయలేని రైతుల ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. ఎడమకాల్వకు ఆన్‌అండ్ ఆఫ్ పద్ధతిని ఎడమకాల్వ ద్వారా యాసంగి పంటకు అధికారులు నీరు విడుదల చేస్తుండగా కాల్వ చివరి భూములకు నీరందడం లేదని, ఇటీవల రైతులు వజీరాబాద్ మేజర్ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లిఫ్టల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందించే ప్రయత్నాలను ఎన్నెస్పీ ఈఈ కరుణాకర్ వివరించారు.

ఆంధ్రజ్యోతి: డివిజన్ పరిధిలో ఎడమకాల్వపై ఎన్ని లిఫ్టులు ఉన్నాయి? ఎంత సాగవుతోంది?

ఎన్నెస్పీ ఈఈ: ఐడీసీ కింద సాగర్ నియోజకవర్గంలో 19, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 18 లిఫ్టులు, ఎన్నెస్పీ ద్వారా మిర్యాలగూడ 15, సాగర్ నియోజకవర్గంలో 16 మొత్తం 68 లిఫ్టులు ఏర్పాటు చేశాం. ఐడీసీ లిఫ్టుల ద్వారా 24,150 ఎకరాలు, ఎన్నెస్పీ లిఫ్టుల ద్వారా 47వేల ఎకరాల ఆయకట్టుగా స్థిరీకరించారు.

ఆంధ్రజ్యోతి: అన్ని లిఫ్టులు పని చేస్తున్నాయా? నిర్ధేశించిన భూములకు నీరు అందుతున్నాయా?

ఎన్నెస్పీ ఈఈ: ఐడీసీ పరిధిలో 15 వేలకు సాగు నీరందించే లిఫ్టులను 18 ఎత్తిపోతల ప్రాజెక్టులను ఎత్తివేశారు. లిఫ్టులను రైతులే నిర్వహించుకోవాల్సి రావడం వల్ల నిర్వహణ భారం మోయలేక రైతులు బోరు, బావుల లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడంతో 18 లిఫ్టులను ఎత్తివేశాం. మరో 6 లిఫ్టులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఎన్నెస్పీ కింద 3 ఎకరాలకు నీరందించే మరో నాలుగింటిని మరమ్మతులు చేయాల్సి ఉంది. ఫంక్షనింగ్‌లో లేని లిఫ్టులకు మరమ్మతులు చేయడంతో పాటు నూతన లిఫ్టులను నిర్మించి వచ్చే ఖరీఫ్ నాటికి టేలెండ్ భూములతో పాటు కొత్త ఆయకట్టుకు నీరందించే విధంగా కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నూతనంగా ఏర్పాటు చేసే లిఫ్టుల ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది?

ఎన్నెస్పీ ఈఈ: సాగర్ నియోజకవర్గంలో నెల్లికల్ ఎత్తిపోతల ద్వారా రాజవరం మేజర్ కింది చివరి భూములకు 8,500 ఎకరాలు, నూతనంగా 16,100 ఎకరాలకు మొత్తంగా 24,600 ఎకరాలకు సాగు నీరందుతుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో 5 ఎత్తిపోతల ద్వారా 12,500 ఎకరాల చివరి భూములకు, 19 వేల నూతన ఆయకట్టుకు నీరు అందించే విధంగా నిర్మాణం చేపడుతున్నాం.

పెద్దగట్టు జాతర ఏర్పాట్లు వేగవంతం



జాతర పోస్టర్లను విడుదల చేస్తున్న నర్సయ్య, మురళి, నాగేశ్వరరావు

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): పెద్దగట్టు జాతర ఏర్పాట్లను వేగవంతం చేసినట్లు లింగమంతుల స్వామి దేవస్థాన ఛైర్మన్ పోలెబోయిన నర్సయ్యయాదవ్ అన్నారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతర పోస్టర్లను యాదవసంఘం నాయకులతో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న గంపల ప్రదక్షిణతో ఆరంభమయ్యే జాతర 20వ తేదీన ముగుస్తుందన్నారు. రాష్ట్రంలో జరిగే అతిపెద్ద రెండో ఉత్సవంగా గుర్తింపు పొందిన జాతరకు భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారని, ఈ నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు తెలిపారు. అనంతరం జాతర పోస్టర్లను విడుదల చేశారు. దేవస్థాన ఛైర్మన్ పోలెబోయిన నర్సయ్యను యాదవ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో చేగొండి మురళీయాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు, బంటు సైదులు, కోటయ్య, అంజియాదవ్, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

దేవరకొండ గాంధీ కొండల్‌రావు సేవలు మరువలేనివి


కొండల్‌రావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవి

దేవరకొండ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): దేవరకొండ గాంధీగా పిలిచే దివంగత కొండల్‌రావు పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని, ఆయన సేవలు మరువలేనివని మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాలలో కళాశాల స్థలదాత కొండల్‌రావు జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ అడుగుజాడల్లో నడిచి వందలాది ఎకరాల భూములను విద్యాసంస్థలు, పేదలకు పంచిన ఘనత కొండల్‌రావుకు దక్కిందన్నారు. అనంతరం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తెలంగాణ గాయకుడు వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పృథ్వీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

'పులిచర్ల గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి'

పెద్దవూర, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పులిచెర్ల గ్రామ పంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని గ్రామస్థులు కోరారు. సోమవారం తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదని, ఈసారైనా ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుడిగపాక నాగేంద్ర, లక్ష్మయ్య, తాజా మాజీ వార్డు సభ్యుడు సత్యనారాయణ, నాయకులు కొండలు, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి పౌరులు



స్వపరిపాలన దినోత్సవంలో ఆదిత్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఆదిత్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రతీ సందర్భాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల చిన్నారులు వినూత్న వేషధారణలతో అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి అబ్బురపరిచారు. మంత్రులు, ఉన్నతాధికారులు, టీచర్ల పాత్రలను పోషించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి

డిండి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు. డిండి మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు అన్ని సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని రాష్ట్రాల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు విధిగా కార్పస్ ఫండ్ వసూళ్లు చేసేలా కేంద్రప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను బలోపేతం చేయాలని, నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ చర్యలు చేపట్టాలని, సంక్షేమ బోర్డుల్లో ఏఐటీయూసీతో పాటు కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎలిమినేటి దేవయ్య, బూషిపాక లింగమయ్య, సత్తయ్య, దాసరి ఆంజనేయులు, తోటపల్లి మల్లేష్, వెంకటయ్య, శ్రీను, కుర్మయ్య, బలరాం, వెంకటయ్య పాల్గొన్నారు.

కోర్టు ఆర్డర్‌ను అమలుచేయాలి

● *సబ్ కలెక్టర్‌కు బాధిత కుటుంబం వినతి*


కుటుంబ సభ్యులతో కలిసి హైకోర్టు ఆర్డర్ కాపీని చూపుతున్న బాధితురాలు నారాయణమ్మ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తమ భూమిలోకి ఇతరులు ప్రవేశించకుండా చూడాలని హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని అల్వాలపాడుకు చెందిన గుడిపాటి నారాయణమ్మ సబ్‌కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఆమె కుటుంబసభ్యులతో కలిసి వచ్చి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్రిపురారం మండలం అల్వాలపాడులో తన భర్తతో కలిసి నివసిస్తున్నట్లు తెలిపారు. బొర్రాయిపాలెం శివారులో సర్వేనెం. 271లో రఘునాథ్ బట్వార్ పట్టా భూమిలో కొంత భూమి తన తండ్రి భూమిని కొనుగోలు చేశాడు. 2001లో పసుపు కుంకుమ కింద 1.30ఎకరాల భూమిని తన పేరున రిజిస్టర్ చేసి తనకు స్వాధీనం చేశారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుని జీవనం గడుపుతున్నట్లు తెలిపారు. గతేడాది అప్పటి సర్పంచ్ వరసకు బంధువైన చెవుల రాములు తన భూమిలో 20 గుంటల స్థలం క్రీడాప్రాంగణానికి ఇవ్వాలని కోరారు. దానికి ప్రభుత్వానికి రూ.10లక్షలు ఇప్పిస్తానని తెలిపారు. డబ్బులు ఇవ్వకముందే అల్వాలపాడు- రాజేందర్‌నగర్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం కోసం తవ్విన మట్టిని తెచ్చి భూమిలో పోశారని అన్నారు. డబ్బులు ఇవ్వకుండా మట్టి ఎలా పోస్తారని అధికారులకు ఫిర్యాదు చేయగా క్రీడా ప్రాంగణం బిల్లు నిలిపివేశారని అన్నారు. దీనితో కక్ష పెంచుకుని తహసీల్దార్‌కు మడుపులు ఇచ్చి ఆ భూమిలో క్రీడాప్రాంగణం బోర్డు పాతించారని అన్నారు. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించగా గత నెల 24వ తేదీన నా భూమిని నాకు అప్పగించాలని ఆర్డీవో, తహసీల్దార్, మండల సర్వేయర్‌కు ఆదేశాలు జారీ చేసిందన్నారు. గతనెల 30న హైకోర్టు ఆర్డర్ కాపీని తహసీల్దార్‌కు అందజేసినట్లు తెలిపారు. అయినా తహసీల్దార్ తన భూమిలో మొక్కలు నాటించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొన్నారు. తక్షణమే సదరు అధికారిపై చర్యలు తీసుకుని తన భూమిని తనకు అప్పగించాలని సబ్‌కలెక్టర్‌ను కోరినట్లు ఆమె తెలిపారు. లేనిచో మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. ఆమె వెంట భర్త శ్రీనివాస్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఊరెళ్లాలంటే భయం..భయం

- *దేవరకొండలో పెరుగుతున్న వరుస దొంగతనాలు*
- *పట్టపగలే చోరీలు చేస్తున్న దుండగులు*
- *ఇంటికి తాళం వేసి వెళ్లాలంటే జంకుతున్న ప్రజలు*

దేవరకొండ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలో పట్టపగలు ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీలు జరుగుతుండటంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంటికి తాళంవేసి ఊరెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

● దేవరకొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఈ నెల 7వ తేదీన బంగారం దుకాణంలో పనిచేసే రాఘవచారి ఇం ట్లో పట్టపగలు దొంగలు పడి బీరువా తాళాలు పగలగొట్టి మూ డు తులాల బంగారపు గొలుసును అపహరించారు. రాఘవచారి భార్య శుభకార్యానికి హైదరాబాద్‌కు వెళ్లగా రాఘవచారి ఇంటికి తాళంవేసి దుకాణానికి వెళ్లాడు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. దొంగలు పడ్డారని గ్రహించిన ఆయన ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. బీరువాలో ఉన్న మూడు తులాల బంగారాన్ని దొంగలు అపహరించారు.

● అయ్యప్పనగర్‌లో నివాసం ఉంటున్న మునుకుంట్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి తాళంవేసి స్వగ్రామమైన కొండభీమనపల్లికి వెళ్లాడు. అదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి రూ.1.5లక్షల నగదు, తులం బంగారం, వెండి వస్తువులను అపహరించారు.

● జనవరి నెలలో తాటికోలుకు చెందిన పత్తి రైతు మారేపాకల నిరంజన్ పత్తిని విక్రయించిన రూ.3లక్షలు యూనియన్ బ్యాంకు నుంచి విత్‌డ్రా చేశాడు. ఆ డబ్బులను తన ద్విచక్ర వాహనం డిక్కీలో పెట్టుకున్నాడు. పట్టణంలోని మెడికల్ షాపు వద్ద వాహనాన్ని నిలిపి మందుల కోసం వెళ్లి తిరిగి వచ్చే సరికి డిక్కీలో రూ.3లక్షలు మాయమయ్యాయి. ఆం దోళన చెందిన నిరంజన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేసినా దొంగలు దొరకలేదు.

ఇలాంటి దొంగతనాలు దేవరకొండ పట్టణంలో తరచూ జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ఇంటికి తాళంవేసి ఊరెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పట్టపగలే చోరీలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిఘా ఏర్పాటు చేసి దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం : సీఐ నర్సింహులు

దేవరకొండలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నాం. దొంగతనాల నివారణకు చర్యలు చేపడుతున్నాం. ఇళ్లలో విలువైన వస్తువులు, నగదును పెట్టవద్దు. ఇంటికి తాళం వేసి ఊరేళ్లే వారు పోలీసులకు, పక్కింటి వారికి చెప్పి వెళ్లాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.

● నర్సింహులు, సీఐ, దేవరకొండ

దేవరకొండలో పండ్ల వ్యాపారి అదృశ్యం

దేవరకొండ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలో పండ్ల వ్యాపారి మహమ్మద్ ఇబ్రహీం సోమవారం అదృశ్యమైనట్లు సీఐ నర్సింహులు తెలిపారు. సోమవారం సీఐ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరకొండ పట్టణంలో శివాజీ నగర్‌కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరిన ఇబ్రహీం బస్టాండ్ వద్దకు చేరుకున్నాడు. బైక్‌ను బస్టాండ్ వద్ద పార్క్ చేసి భార్య షకేరా బేగానికి ఫోన్ చేసి పిల్లలు జాగ్రత్త అని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత భార్య షకేరా భర్తకు ఫోన్ చేయడంతో స్విచ్ఛాఫ్ అని వచ్చింది. ఆందోళన చెందిన ఆమె బస్టాండ్‌కు వద్ద చేరుకుని ద్విచక్ర వాహనంలో రాసి ఉన్న లెటర్‌ను చూసింది. అందులో తనను దేవరకొండకు చెందిన హరిలాల్ అనే వ్యక్తి డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేసుకున్నారని పేర్కొన్నాడు. ఇబ్రహీం భార్య షకేరాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరికైనా ఇబ్రహీం ఆచూకీ తెలిస్తే 8712670154 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోవాలి


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మురళిచారి


హాలియా, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళిచారి అన్నారు. హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కందులు పండించిన రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సెక్రటరీ రావుల సత్యం, ఏవో సరిత, మార్కెట్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, ఏఈవో కల్యాణ్, సంఘం సిబ్బంది శంకర్, జానకిరాములు, శ్రీనయ్య, ఆయూబ్‌ఖాన్, ముత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ అభివృద్ధికి కృషి చేయాలి


ఆలయ అభివృద్ధి గురించి చర్చిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హాలియా, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీలోని ఎడమ కాల్వ వెంట ఉన్న పార్వతీ సమేత జడల రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆ ఆలయ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు అన్నారు. దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు ముత్యాలు మాట్లాడుతూ స్వామివారి హుండీలో రూ.26,780 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలు, విధి విధానాల గురించి చర్చించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ముజ్జా శ్రీహరి, అంకిశెట్టి రమేష్, పిల్లి తిరుపతయ్య, మందా నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి వర్ర వెంకట్‌రెడ్డి, పూజారి భైరుప్పల్ వినోద్, కాకునూరి చిననారాయణ, బందిలి సైదులు, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, పాండునాయక్, అనంతయ్య, పాపారావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి


ఏఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ఈద్గా మక్కామజీద్ కమిటీ నేతలు

దేవరకొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో కొంత మంది మతపరమైన వైరుధ్యాలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అజీమోద్దిన్, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రహత్‌అలీ ఆరోపించారు. సోమవారం ఏఎస్పీ మౌనికను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్‌మీడి యా వేదికగా కొంతమంది ఆకతాయిలు మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నారని అన్నారు. విచారణ చేసి వారిపై చర్య తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహ్మద్ ఇలియాజ్‌పటేల్, మునీర్, ఖాజామైనుద్దీన్, జాఫర్‌ఖాన్, షబ్బీర్, ఆరీఫ్‌లు ఉన్నారు.

బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లిలో జ్ఞానేశ్వర్ చిత్రపటానికి సోమవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కేసాని లింగారెడ్డి, రమావత్ తులసీరాం, సత్యం, జవహర్‌లాల్, వెంకటయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

చింతపల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంతో పాటు, ఎం.మల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సోమవారం అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుగుణ, పార్వతి మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో బొమ్మలతో విద్య బోధన చెప్పాలని సూచించారు. కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలని అన్నారు. కార్యక్రమంలో టీచర్ ఆర్.పద్మ, ఆయాలు అనూష, హసీనా పాల్గొన్నారు.